

విజయ్‌భాస్కర్‌ను కలిసిన సంఘం సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు

## వినయ్‌భాస్కర్ గెలుపు కోసం కృషి చేయాలి

### జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్

కాజీపేట, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల్లో చీఫ్ విప్, పశ్చిమ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ కోరారు. కాజీపేటలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిలువేరు విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం పట్టణ అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు తీర్మానం చేశామన్నారు. ఈ సందర్భంగా దాస్యం విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను వినయన్న గతంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేశారన్నారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేస్తున్నారన్నారు. వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సల్లూరి నగేశ్, బండి విజయ్ కుమార్, భాషపాక శ్రీనివాస్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, సిలువేరు కిరణ్, ప్రసాద్, నద్దునూరి జానీ, బీఆర్‌ఎస్ నాయకులు మిట్టపల్లి రవీందర్, గొల్కొండ రాంబాబు, సిరిల్ లారెన్స్, శోభనబోయిన భిక్షపతి పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపు కోసం మహిళల ప్రచారం



కాలనీలో ప్రచారం చేస్తున్న దాస్యం రేవతి

నయీంనగర్, నవంబర్ 4 : వరంగల్ బీఆర్‌ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం మహిళలు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగానే గ్రేటర్ 60వ డివిజన్‌లోని ఎస్‌బీహెచ్, టీచర్స్, వెంకటేశ్వర కాలనీల్లో వినయ్‌భాస్కర్ సతీమణి రేవతితో పాటు కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి సతీమణి నీరజ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. గడపగడపకూ వెళ్లి దాస్యం వినయ్‌భాస్కర్‌కు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణ, మహిళా నాయకులు సుధారాణి, మంజుల, సుజాత, చంద్రకళ, సునీత, రజిత, దీప్తి, అరుంధతి, పద్మ పాల్గొన్నారు.

## వెల్డింగ్ షాప్‌లో షార్ట్ సర్క్యూట్

### యజమానిని పరామర్శించిన చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

హనుమకొండ సిటీ, నవంబర్ 4 : అలంకార్ జంక్షన్‌లోని శరత్ కంటి దవాఖాన ఎదురుగా ఉన్న గ్యాస్ వెల్డింగ్ షాపు షార్ట్ సర్క్యూట్‌తో శనివారం తెల్లవారుజామున దగ్ధమైంది. బాధితుడు రాసమల్ల సంతోష్ కథనం ప్రకారం.. నమాజ్ కోసం షాప్ పక్కనే ఉన్న మసీదుకు వచ్చిన ముస్లింలు షాప్ నుంచి వస్తున్న మంటలను గమనించి ఫోన్ చేశారు. వెంటనే షాపు వద్దకు చేరుకుని వారి సాయంతో షెటర్‌ను తెరిచి మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తూ ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే షాపులోని ఐదు బైక్‌లు, హైడ్రాలిక్ మిషన్ పూర్తిగా దగ్ధమైందని సంతోష్ చెప్పాడు. కాగా, విషయం తెలుసుకున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఘటనా స్థలానికి వెళ్లి సంతోష్‌ను ఓదార్చారు.

## వినయ్‌భాస్కర్‌కు గంగపుత్ర సంఘం మద్దతు



వినయ్‌భాస్కర్ మద్దతు తెలుపుతున్న నాయకులు

హనుమకొండ సిటీ, నవంబర్ 4 : చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌ను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మత్స్య పారిశ్రామిక సమాఖ్య వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, గంగపుత్ర సంఘం నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు ప్రకటించారు. మరోసారి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాగా, తెలంగాణ గంగపుత్ర సంఘం గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడిగా పూస శ్రీనివాస్‌ను నియమించినట్లు దీటి మల్లయ్య తెలిపారు. జిల్లాలోని గంగపుత్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డోలి రాజలింగం, టంగుటూరి రాజేశ్ ఖన్నా, ముద్రగడ రాజేంద్రప్రసాద్, పారిపెల్లి రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు అండగా సీఎం కేసీఆర్

- వారి హక్కుల రక్షణకు కృషి చేస్తా..
- ప్రైవేట్ విద్యాలయాలకు రాయితీలు అందేలా చూస్తా..
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- ఎన్జీవోస్ కాలనీలో విద్యావంతుల ఆత్మీయ సమ్మేళనం

హనుమకొండ, నవంబర్ 4 : విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా సంరక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని, అందుకు బీఆర్‌ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ అండగా నిలుస్తారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని ఎస్వీ కన్వెన్షన్‌లో విద్యావంతుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు, ఉపాధ్యాయుల సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ప్రైవేట్ ఉపాధ్యాయుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నించానని తెలిపారు. ఈ దిశగా పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టాలనే ఆలోచన చేశానన్నారు. రాబోయే రోజుల్లో ఈ దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు తీసుకొచ్చిన చట్టం మాదిరిగా ప్రైవేట్ ఉపాధ్యాయులకు సంరక్షణ చట్టం తీసుకురావాలన్నారు. ఈ చట్టాన్ని సాధించేందుకు అసెంబ్లీ ఎన్నికల అనంతరం హైదరాబాద్‌లో లక్ష మందితో భారీ ప్రదర్శన చేపట్టేందుకు అందరూ సంఘటితంకావాలని పిలుపునిచ్చారు. ఇందుకు తాము కూడా అండగా నిలుస్తామన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు హౌసింగ్ సొసైటీ ద్వారా మేలు జరిగేలా చూస్తామన్నారు. అలాగే, వడుప్సా భవన నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరయ్యేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ విద్యాలయాలకు స్కాలర్‌షిప్‌లు సక్రమంగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. కరోనా కష్టకాలంలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా నిలిచినట్లు గుర్తు చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, వడుప్సా తెలంగాణ రికగ్నైజ్‌డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాల సతీశ్‌కుమార్, ప్రతినిధులు రమేశ్‌రావు, ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల ప్రతినిధి రవీందర్, జూనియర్ కళాశాల యాజమాన్యాల అసోసియేషన్ ప్రతినిధి రామ్మూర్తి, ఫైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, రవీంద్రనాథ్, శ్రీకాంత్‌రెడ్డి, రాజేశ్, ముక్తీశ్వర్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

### చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ : రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ లక్ష్యమని వరంగల్ పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా మేర వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ భద్రకాళీ మేరకుల మహిళా సహాయ సహకార పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ కేసీఆర్ భరోసానే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఇటీవల హనుమకొండ సభలో కేటీఆర్ మాట్లాడుతూ మెజార్టీ ఖాయం, గతంలో కంటే 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలుస్తావని చెప్పారన్నారు. ఇక్కడికి వచ్చిన వారి ఉత్సాహం, పట్టుదల చూస్తుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజల్లో కేసీఆర్‌పైన విశ్వాసం, నమ్మకం పెరిగిందన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానంతో అన్ని కులాలు, వర్గాలు ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో హైదరాబాద్‌తో వరంగల్ నగరం పోటీ పడతుందన్నారు. నియోజకవర్గంలో 66 కాలనీలు ఉంటే 66 పార్కులు నిర్మించి, అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. అన్ని కులాల వారిలాగే మేర కుల సంఘానికి కూడా భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అలాగే, మహిళలకు కుట్టు శిక్షణ లాంటి కార్యక్రమాలు నిర్వహించి, టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాల కల్పిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మేరు కులస్తులందరూ వినయ్ భాస్కర్‌కు ఓటు వేస్తామని, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనిల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్ రావు, మేరు కుల సంఘం నాయకులు వెంకట్రాజం, రామగిరి రాజు, కీర్తి జయంత్, సంతోష్, ప్రభాకర్, రాకేశ్, సాయిలత, అరుణ, బుర్ర శ్రీనివాస్, వెంకటేశ్, పుప్పల ప్రభాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వ్యయ వివరాలు పక్కాగా నమోదు చేయాలి

- ఉల్లంఘన ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి
- నగదు, మద్యంపై నిఘా పెట్టాలి
- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాహుల్ పంజాబ్రావ్ గవాండే




మాట్లాడుతున్న వ్యయ పరిశీలకుడు రాహుల్ పంజాబ్రావ్ గవాండే

హనుమకొండ, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల వ్యయ వివరాలను పక్కాగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాహుల్ పంజాబ్రావ్ గవాండే అన్నారు. వ్యయ వివరాల నమోదుపై కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులతో శనివారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన బృందాలు, వాటి పనితీరును జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలన్నారు. నగదు, బంగారం, వస్తువుల పంపిణీ జరుగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సహాయ వ్యయ అధికారులు, పరిశీలన అధికారులు రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలు, రూ.10 లక్షల కంటే మించి నగదు జమ, ఉపసంహరణ, ఆన్‌లైన్ ద్వారా మల్టిపుల్ లావాదేవీలపై పర్యవేక్షించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఇన్‌కం ట్యాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎంసీఎంసీ ద్వారా దినపత్రికలు, లోకల్ చానళ్లలో వచ్చే పెయిడ్ న్యూస్‌పై దృష్టి సారించాలన్నారు. రాజకీయ పార్టీల సమావేశాలను రికార్డ్ చేయాలని, అక్కడ వినియోగించే ప్రతి వస్తువు ధర చార్ట్ ప్రకారం అభ్యర్థి ఎన్నికల ఖాతాలో నమోదు చేయాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్ల, డీసీవో నాగేశ్వరావు, డీసీపీ అబ్దుల్ బారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

కాజీపేట, నవంబర్ 4 : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా దాన్ని నిర్భయంగా వినియోగించుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు సూచించారు. పట్టణంలోని 47వ డివిజన్ బోడగుట్ట పట్టణ ఆరోగ్య కేంద్రం, దర్గా కాజీపేట బస్తీ దవాఖాన ఆధ్వర్యంలో శనివారం ఓటు హక్కును వినియోగంపై పలు కూడళ్లలో ప్రజలకు అవగాహన కల్పించారు. దర్గా రైల్వే ట్రాక్ వరకు ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తాలో ప్రజలు, డాక్టర్లు, సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యాకూబ్ పాషా, బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజన, బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ వివేక్ వర్ధన్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, సీహెచ్‌వో మాధవరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




దర్గా కాజీపేటలో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో, వైద్యులు